www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

- టెట్ అర్హత మార్కులు తగ్గించి నోటిఫికేషన్ విడుదల చేయాలి
- ఎస్టీయు జిల్లా అధ్యక్షులు రమణ రెడ్డి




**అనంతపురం,జూన్05.అక్షర టైమ్స్:** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి, అర్హత మార్కులను తగ్గించి నోటిఫికేషన్ విడుదల చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి అనంతపురం వచ్చిన సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, జిల్లా నాయకత్వం కలిసి వినతిపత్రం ఇచ్చి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి, అర్హత మార్కులు తగ్గించి నోటిఫికేషన్ విడుదలకు విద్యాశాఖా మంత్రితో మాట్లాడి త్వరలో నోటిఫికేషన్ విడుదలకు తప్పక కృషి చేయాలని ఎస్టీయు జిల్లా శాఖ పక్షాన కోరారు. ఎమ్మెల్సీ వెంటనే స్పందించి త్వరలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ విడుదలకు తప్పక కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. నేను ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పరితపించే వ్యక్తినని ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక నోటిఫికేషన్ కు కృషి చేస్తానని ఏ ఒక్క ఉపాధ్యాయుడు అభద్రతా భావానికి గురి కావద్దని అందుకు నేను తన వంతు హామీ ఇస్తున్నానని ఎస్టీయు జిల్లా నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ కన్వీనర్ బి.ఫణి భూషణ్, జిల్లా నాయకులు నిట్టూరు చంద్రశేఖర రావు, ఎం.శ్రీనివాసులు, కుళ్ళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటే సరికాదు.. సభ్యత, సంస్కారం ఉండాలి

- పరిటాల కుటుంబం పేరు ఉచ్చరించందే పొద్దు గడవదా..?
- వైసీపీ నేతల వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సునీత సైకిల్ ర్యాలీ
- రూ.7.50కోట్లతో నిర్మించిన బిటి, సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత
- పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు





**అనంతపురం,జూన్05.అక్షర టైమ్స్:** చదువుకుంటే సరిపోదని.. సభ్యత, సంస్కారం కూడా తెలిసి ఉండాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు వైసిపి నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత చురకలంటించారు. కనగానపల్లి మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. తూముచెర్ల, గుంతపల్లి, సి.ఎన్ కోట గ్రామాలలో 90లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అలాగే కనగానపల్లి, ఆత్మకూరు మండలాల పరిధిలోని తగరకుంట గ్రామం నుంచి వయా తూముచెర్ల సీ.ఎన్.కోట గ్రామాల మీదుగా రంగంపేట క్రాస్ వరకు నిర్మించిన బీటీ రోడ్డు, కల్వర్టును ఆమె ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. మొత్తం 6.60కోట్లతో నిర్మించిన, 14 కిలోమీటర్ల బిటి రోడ్డు, కల్వర్టులను ఆమె ప్రారంభించారు. ఇంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కనగానపల్లి మండలం తూముచర్ల గ్రామంలో ఆమె సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ నాయకులు, అధికారులు, మహిళలతో కలిసి భారీ సైకిల్ ర్యాలీ జరిగింది. ఇంధన పొదుపు, పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగించాలని అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీ సాగింది. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంధన వాహనాలు పక్కనపెట్టి.. అప్పుడప్పుడు అయినా సైకిల్ తొక్కాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మరోవైపు గొడ్డలి పార్టీ నాయకులు వెన్నుపోటు అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకే కాకుండా సొంత కుటుంబ సభ్యులకు కూడా ఎవరు వెన్నుపోటు పొడిచారో అందరికీ తెలుసునన్నారు. సొంత తల్లి చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపిన చరిత్ర వారిదన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు కొందరు వైసిపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యల మీద కూడా ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 125 కోట్ల రూపాయలతో రోడ్లు వేశామన్నారు. కేవలం ఒక రోడ్ల విషయంలోనే ఇంత ఖర్చు చేసినట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎక్కడ ఏ సమస్య ఉందని చెప్పినా.. వెంటనే నిధులు తీసుకొచ్చి వాటి నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. కొంతమందికి పరిటాల పేరు ఉచ్చరించందే పొద్దు గడవదని.. వారు ఆ పేరు వాడితేనే పత్రికల్లో వార్తలు వస్తాయని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. అలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఎవరు పట్టించుకోవద్దన్నారు. పరిటాల కుటుంబం గురించి ఎవరేం మాట్లాడినా.. ప్రజలకు వాస్తవాలు తెలుసునన్నారు. కేవలం అభివృద్ధి, సంక్షేమం అందించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఈరోజు ఈ ప్రాంతంలో పచ్చని పంటలు కళకళలాడుతున్నాయంటే.. ఆరోజు హంద్రీనీవా నీరు తీసుకురావడం వల్లనే సాధ్యమైందన్నారు. రైతులు వారి పిల్లలు సంతోషంగా ఉండాలని.. అదే తమ అభిప్రాయం అన్నారు. ఎవరు గొడవలకు వెళ్ళొద్దని సూచించారు. అలాగే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులంతా సాగుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఏ ఒక్క ఎకరం కూడా బీడు కనిపించకుండా పంటలు వేయాలన్నారు. విత్తన పంపిణీ కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# వెన్నుపోటు గురించి వైసీపీ నాయకులు మాట్లాడటం దొంగతనం చేసినోడే దొంగా దొంగా అన్నట్టుగా ఉంది



**బుక్కరాయసముద్రం,జూన్05.అక్షర టైమ్స్:** వైసీపీ నాయకుల వెన్నుపోటుకు రెండేళ్ళ కార్యక్రమం పై స్పందించిన జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ ఇటీవల సింగనమల నియోజకవర్గం లో వైసీపీ నాయకులు చేపట్టిన వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంపై అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ లోని తెలుగు రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలనలో ఎంతో సుభిక్షంగా ఉన్నారని,వెన్నుపోటుకి అసలైన నిర్వచనం జగన్మోహన్ రెడ్డి అని ఎందుకంటే ఆయన సొంత చెల్లిని,సొంత తల్లిని,సొంత బాబాయిని,ఎలా వెన్నుపోటు పొడిచాడు అనేది అందరికీ తెలిసిన విషయమే అని, తెలుగు రాష్ట్ర ప్రజలకు మరియు తన సొంత ఇంటి మనుషులకు అసలైన వెన్నుపోటు దారుడు అంటే జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసలైన వెన్నుపోటు పార్టీ మరియు గొడ్డలిపోటు పార్టీ వైసీపీ పార్టీ అని, అలాంటి వైసిపి పార్టీ శ్రేణులంతా కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలన పై బురద జల్లడం సమంజసం కాదన్నారు.కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలనలో తెలుగు రాష్ట్ర ప్రజలంతా ఎంతో సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి అంటే ఏమిటో పరిపాలన అంటే ఏమిటో ఇప్పుడిప్పుడే చూస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇటీవల మహానాడు కార్యక్రమంలో నారా లోకేష్ మహిళలకు తెలుగుదేశం పార్టీ తరపున 33% రిజర్వేషన్ ఉండి చట్టసభల్లో వారికి అవకాశం కల్పించాలని ప్రతిపాదన తీసుకురావడం పట్ల తెలుగు రాష్ట్ర మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని, తన ఇంటి నుండి పార్టీ నుండి సొంత తల్లిని సొంత చెల్లిని గెంటేయడం పట్ల జగన్మోహన్ రెడ్డికి మహిళల పైన ఎంత చిత్తశుద్ధి ఉందో రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఇకపోతే సింగనమల నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులు తమ నాయకుడు యొక్క వెన్నుపోటు గొడ్డలిపోటు విషయాలన్నీ పక్కనపెట్టి, తెలుగు రాష్ట్ర ప్రజలలో తమ ఉనికిని కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వంపై వెన్నుపోటు కు రెండేళ్లు అంటూ చెప్పుకుంటూ తిరగడం నిజంగా హాస్యాస్పదమని అన్నారు. సింగనమల నియోజకవర్గం లో ఎమ్మెల్యే బండారు శ్రావణి నాయకత్వంలో మరియు పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సారథ్యంలో నియోజకవర్గ ప్రజలు సంతోషంగానే ఉన్నారని, వారిలో ఒక అభద్రతా భావాన్ని సృష్టించే ప్రయత్నం వైసీపీ చేస్తుందని, సింగనమల నియోజకవర్గం లో మీ వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపైనా మరియు మా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సారధ్యంలో ఈ రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధికి వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు ఎక్కడైనా సిద్ధమా అని సవాలు విసిరారు.కాకపోతే వైసీపీ శ్రేణుల యొక్క కుట్రను నమ్మే స్థితిలో ప్రజలు లేరని, ఇది వైసిపి వారు గమనించాలని వైసీపీ శ్రేణులకు హితవు పలికారు.

# భూమి సారవంతం కోసం నవధాన్యాల సాగు విధానం




**బుక్కరాయసముద్రం,జూన్05.అక్షర టైమ్స్:** బుక్కరాయసముద్రం మండలం నీలంపల్లి గ్రామం లో సిటిఐఓ డీపీఎం ఆదేశాల మేరకు,మరియు స్పీన్ డాక్టర్ నవీన్ సార్ సలహాలతో పూజారి లోకేష్ రైతుకు 1ఎకరా ఐదు ప్రధాన పంటలు 20 జీవవైవిద్యాల పంటలు విత్తనాలతో బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఘనజీవామృతం వేసి పీఎండ్స్ చేయడం. రైతుకు అధిక దిగుబడి భూమిలో సూక్ష్మజీవులు పెంపు కోసం మేలు జరుగునని ఈ కార్యక్రమంలో ఏపీసీన్ఫ్ సిబ్బంది.యఫ్ యం టి యస్ చిరంజీవి చంద్రశేఖర్ పెద్దన్న ప్రదీప్ నాగార్జున రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరిలో వ్యవసాయశాఖ అధికారులు పర్యటన



**పామిడి,జూన్05.అక్షర టైమ్స్:** గుత్తి డివిజన్ పరిధిలోని మండలంలో గల రామగిరి గ్రామంలో ఏడిఎ వెంకట్రాముడు, మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రైతుల పొలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు అనే రైతు పొలం నందు ఉన్న పియండిఎస్ చూడడం జరిగింది. అలాగే సుంకిరెడ్డి అనే రైతు పొలములో ఉన్న ఏ గ్రేడ్ మోడల్ చూడడం జరిగింది. మరియు5 రకాల ప్రధాన పంటల విత్తనాలతో పాటు 20 రకాల బయోడైవర్సి విత్తనాలకు బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, ఘన జీవామృతం తోపాటు సుంక రెడ్డి అనే రైతుకి 1:00 పొలం నందు .పిఎండిఎస్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఎ వెంకట రాముడు,ఏఒ విజయ్ కుమార్, ఆర్ ఎస్ కె సిబ్బంది,మరియు ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.మరియు ఏడీఏ వెంకటరాముడు సంకల్ప స్టోర్ నందు ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్వాయిసులు సరిగా లేనందుకు 33 వేల ఖరీదు చేసే విత్తనాలను స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగింది.

# ఎన్టీఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ లో సోమలాపురం జట్టు విజయం



**డి.హిరేహాళ్,జూన్05.అక్షర టైమ్స్:** డీ.హీరేహాల్ మండల పరిధిలోని సోమాలపురం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ ట్రోఫీ కే సి యల్ -3 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో సోమాలపురం జట్టు విజేతగా నిలిచింది.మండల స్థాయిలో కల్యం - సోమాలాపురం జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను. మన నాయకుడు రాయలసీమ ముద్దుబిడ్డ రాయదుర్గం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాస్ ఆసక్తిగా తిలకించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో సోమలాపురం జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి ఛాంపియన్‌గా నిలవగా, కల్యం జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజేతలైన సోమలాపురం జట్టుకు ఎన్టీఆర్ కప్‌తో పాటు రూ.20,000 నగదు బహుమతి, రన్నరప్ కల్యం జట్టుకు రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న అన్ని జట్ల క్రీడాకారులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ యు. హనుమంత్ రెడ్డి మరియు దొడగట్ట రామాంజనేయులు ఎంపిటిసి మొండి మల్లికార్జున ఎస్పై గురు ప్రసాద్ రెడ్డి మరియు శ్రీరాము లు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గవి సిద్దేశ్వర స్టీల్ పరిశ్రమ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**రాయదుర్గం,జూన్05.అక్షర టైమ్స్:** రాయదుర్గం మండలంలోని బి.ఎన్.హళ్లి గ్రామం వద్దనున్న ఎ/o గవి సిద్దేశ్వర స్టీల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. గవి సిద్దేశ్వర స్టీల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ మొత్తం 22.26 ఎకరాల్లో విస్తరించి ఉండగా, పరిశ్రమ గురించిన వివరాలను, సమగ్ర సమాచారాన్ని ఏపీపీసీబీ అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీబీ పర్యావరణ ఇంజనీర్ ఎం.శశికళ, తహసీల్దార్ హరికుమార్, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.



**రాయదుర్గం,జూన్05.అక్షర టైమ్స్:** డి.హీరేహాల్ మండలం హులికల్ గ్రామం వద్ద ఆర్ఆర్ఆర్ పథకం కింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ ఆర్ఆర్ఆర్ కింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డి.హీరేహాల్ మండలం హులికల్ గ్రామం వద్ద మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఆర్ఆర్ఆర్ (రిపేర్స్ రెన్నోవేషన్ అండ్ రెస్టోరేషన్) పథకం కింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణాన్ని, పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జలధార కార్యక్రమం కింద లింక్ ఫీడర్ చానల్స్ పనులు అన్నీ కూడా చేపట్టాలని ఆదేశించారు. ఇందులో అధికారులు, రైతులు కూడా భాగస్వామమై పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ డిఈ గీతాలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, తహసీల్దార్, ఎంపిడిఓ, మైనర్ ఇరిగేషన్ జెఈలు, ఎండబ్ల్యుఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన పొదుపుపై అవగాహనకు సైకిల్ యాత్ర



**బుక్కరాయసముద్రం,జూన్05.అక్షర టైమ్స్:** బుక్కరాయసముద్రం లోని దేవరకొండ నుంచి అనంతపురంలోని గుత్తి రోడ్డు వరకు సైకిల్ తొక్కి ప్రయాణించిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా, పర్యావరణ కాలుష్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు,ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు , ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు జిల్లా ఏడీసీసీ బ్యాంకు చెర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి మాజీ గ్రంథాలయ చెర్మన్ గౌస్ మోదీన్ టీడీపీ నాయకులు రాయల్ మురళి శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని దేవరకొండ నుండి అనంతపురం గుత్తి రోడ్డులోని వాజ్ పేయ్ సర్కిల్ వరకు సైకిల్ యాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే చెట్ల పెంపకం, ఇంధన పొదుపు, కాలుష్య నియ ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సైకిల్ వినియోగం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు లక్ష్మి నారాయణ, మాజీ మండల అధ్యక్షులు అశోక్, సొసైటీ అధ్యక్షులు కేశన్న పాల్గొన్నారు.

## సమస్యలన్నీ వారంలో పరిష్కరించాలి : ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు






**రాయదుర్గం,జూన్05.అక్షర టైమ్స్:** మూడవ శుక్రవారం రాయదుర్గం మండలం 74 ఉదేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమం.పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు .రాయదుర్గం మండలంలోని 74 ఉదేగోళం గ్రామంలో వరుసగా మూడవ శుక్రవారం ఒక నెల - ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మొదటివారం 36 అర్జీలను స్వీకరించడం జరగగా, రెండవ వారం 28 అర్జీలను స్వీకరించడం జరగగా, మూడవ శుక్రవారం 22 అర్జీలను ప్రజల నుంచి ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఇందులోభాగంగా ఏ రకమైన అర్జీలు వచ్చాయి అనేది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిడిఓ, ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో అర్జీల పరిష్కారంపై ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాయదుర్గం మండలం 74 ఉదేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వరుసగా మూడువారాల పాటు వచ్చిన సమస్యలన్నీ వచ్చే వారం రోజుల్లోపు ఖచ్చితంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం,జూన్05.అక్షర టైమ్స్:** పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం, కాలుష్య నియంత్రణను ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణంలో శుక్రవారం అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేలా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు దశాబ్దాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కాలుష్య సమస్య ప్రపంచ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందన్నారు. పర్యావరణంపై అవగాహన పెంపొందించడం, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, నాణ్యమైన జీవనానికి అవసరమైన అలవాట్లను పెంపొందించడం ప్రతి ఒక్కరు కర్తవ్యంగా స్వీకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణకు కట్టుబడి ఉండే ప్రతిజ్ఞ చేయాలని కోరారు. మొక్కలు నాటడం ఎంత అవసరమో, వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి వ్యక్తి తన ఇంటితో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే కాలుష్యాన్ని సమర్థవంతంగా తగ్గించగలమన్నారు. ప్రస్తుతం తాగే నీరు, తినే ఆహారం, పీల్చే గాలి కూడా కాలుష్య ప్రభావానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణపై అందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యక్తి కనీసం 10 నుంచి 20 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ "తల్లి పేరుతో ఒక మొక్క" అనే నినాదంతో దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారన్న

## పర్యావరణ దినోత్సవం సందర్బంగా మొక్కలు పంపిణీ



**హిందూపురం,జూన్05.అక్షర టైమ్స్:** స్థానిక రోటరీ సంస్థ మరియు మహిళా విభాగం ఇన్నర్ వీల్ సంస్థలు సంయుక్తంగా మహాత్మా గాంధీ క్రీడా మైదానం (ఎం జి ఎం)నందు పాదచారులకు సుమారు పదిహేను వేల రూపాయలు విలువ చేసే వివిధ రకాల 150 పూల మొక్కలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి దాతలు రేపూరు అరుణ కుమార్, పోస్టల్ శ్రీనివాసులు, నంబూరి సుమంత్, పవిత్ర, శ్రీధర్ గౌడ్ తమ దాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి హిందూపురం మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున్ ముఖ్య అతిథి గా హాజరై మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, శ్రీ సత్యసాయి జోన్ సహాయ గవర్నర్ సుమంత్, రోటరీ మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి స్వాతి, ఇతర రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## నిడిగల్లులో పర్యావరణ దినోత్సవం




**తాడిమర్రి,జూన్05.అక్షర టైమ్స్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా తాడిమర్రి మండలం నిడిగెల్లు గ్రామంలో శుక్రవారం అధికారులు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గంగా నియోజకవర్గ వ్యాప్తంగా 10000 మొక్కలు నాటే కార్యక్రమం భాగంగా శుక్రవారం గ్రామంలో జరిగింది, బిజెపి నాయకులు గ్రామస్తులు కలసి మొక్కల పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రంగారావు డిప్యూటీ ఎంపీడీవో విజయ శేఖర్ నాయుడు ఉపాధి హామీ ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి హేమలత ఈసీ సాయి కృష్ణారెడ్డి,టి ఏ భారతి పాల్గొన్నారు, బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కులమత లకు అతీతంగా పార్టీలకతీతంగా మొక్కలు నాటి భవిష్యత్ తరానికి ఉపయోగపడాలని ఆయన కోరారు

## తాడిమర్రి మండలంలో వెయ్యి రోజుల శిశు సంరక్షణపై శిక్షణా కార్యక్రమం



**తాడిమర్రి,జూన్05.అక్షర టైమ్స్:** తాడిమర్రి మండలంలో వెయ్యి రోజులు పాటు శిశు సంరక్షణ పై శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ సరస్వతి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది ప్రాజెక్టు పరిధిలోని బత్తలపల్లి ప్రాజెక్టు పరిధిలోని తాడిమరి మండలం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు శుక్రవారం అంగన్వాడి సిబ్బందికి శిక్షణఇచ్చారు,ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ గోవర్ధన్ నాయుడు మాట్లాడుతూ శిశువు జీవితంలో అత్యంత కీలకమైన మొదటి 1000 రోజులు సంరక్షణ గురించి వివరించారు గర్భధారణ ప్రారంభం నుంచి రెండేళ్ల వయసు వరకు పిల్లల ఆరోగ్యం పోషకాహారం ఎదుగుదల మరియు మానసిక వికాసం పై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు,అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్నవచేతన గురించి తెలిపారు. సూపర్వైజర్లు లలితమ్మ. చంద్రమ్మ పాల్గొన్నారు

# ధర్మవరం పట్టణం,మారుతి నగర్ (33వ వార్డు) లో

## రూ.17.86 లక్షల సిసి,డ్రైన్ పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**- ధర్మవరం పట్టణాన్ని స్వచ్ఛమైన,సుందరమైన,అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- సమస్యలు గుర్తించి.. శాశ్వత పరిష్కారమే మా ప్రభుత్వం లక్ష్యం**

**- రూ.12.60 కోట్ల అదనపు పరిహారంతో కదిరి గేట్ ఆర్ఓబి పనులకు ఊతం**





**ధర్మవరం,జూన్05.అక్షర టైమ్స్:** ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ (33వ వార్డు) లో రూ.17.86 లక్షల వ్యయంతో చేపట్టిన సి.సి. డ్రైన్ పనులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గతంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి అస్వచ్ఛ ధర్మవరంగా మారిన పట్టణాన్ని తిరిగి స్వచ్ఛమైన, హరితమైన ధర్మవరంగా మార్చేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. ధర్మవరం పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో దాదాపు రూ.1.25 కోట్ల వ్యయంతో వివిధ ప్రాంతాల్లో ప్రాధాన్యత క్రమంలో డ్రైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే రామనగర్, సాయినగర్, మారుతీనగర్, దుర్గానగర్ వంటి ప్రాంతాల్లో డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టామని, కొన్ని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టి దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించడమే కాకుండా అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నేపథ్యంలో సుమారు రూ.1 కోటి నిధులతో డీసిల్టింగ్ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమస్యలను గణనీయంగా తగ్గించగలిగామని మంత్రి వివరించారు. అదేవిధంగా పట్టణంలో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయో పూర్తిస్థాయిలో గుర్తించి నివేదిక రూపొందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా అవసరమైన నిధులు సమకూర్చి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పట్టణంలోని వార్డులలో ప్రజలతో నిత్యం మమేకమవుతూ సమస్యలను గుర్తించే దిశగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత క్రమంలో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబి) పనులపై మాట్లాడుతూ.. భూసేకరణ పరిహారం సమస్యల కారణంగా పనులు ఆలస్యమైనప్పటికీ వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరిహారాన్ని రూ.20 కోట్ల నుండి రూ.32.60 కోట్లకు పెంచడం ద్వారా అదనంగా రూ.12.60 కోట్ల పరిహారం అందించేలా చర్యలు చేపట్టామని వివరించారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఆర్.ఓ.బి పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ధర్మవరం చెరువును సుందరీకరించే ప్రణాళికలు కూడా ఉన్నాయని, ప్రజలు కుటుంబాలతో కలిసి సాయంత్రం వేళల్లో ప్రశాంతంగా గడిపేలా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దీనికి కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకునే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హరిత ధర్మవరం నిర్మాణ లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నామని, ప్రజలు తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే స్వచ్ఛమైన, పచ్చని ధర్మవరం నిర్మాణం సాధ్యమవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## మొక్కలు రేపటి తరానికి సైతం భరోసా

**- స్వచ్ఛమైన గాలి..వర్షాల పిలుపుకోసం మొక్కలు నాటాలి**

**- మొక్కలు నాటిన ఎన్జీఓ,ఎస్సై**



**పెద్దవడుగూరు,జూన్05.అక్షర టైమ్స్:** ఇప్పటికే కాదు ఎప్పటికీ ప్రమాదం చెట్లు. వన సంపద పెరగాలి. తద్వారా రేపటి తరాలకు సైతం ఆరోగ్యకరమైన వాతావరణం ప్రసాదించాలని ఎస్ఐ ఆంజనేయులు అన్నారు.శుక్రవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుమంత్ ఎన్విరాన్మెంటల్ రూరల్ అగ్రికల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.స్థానిక సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.నాటిన మొక్కలను పరిరక్షించాలని కోరారు.గ్రామంలో పర్యావరణంపై అవగాహన ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు..కార్యక్రమంలో ఏపీవో విజయభారతి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వార్డెన్ ఉమాదేవి, సంజీవరాయుడు, ఎన్జీవోలు వెంకటరమణ, సూర్యనారాయణ, నల్లబోతుల రంగనాథ్ ఉపాధిహామి సిబ్బంది పలువురు గ్రామప్రజలు, ముఖ్యంగా మహిళలు , విద్యార్థులు పాల్గొన్నారు. భవిష్యత్ భద్రంగా ఉండాలంటే వర్షాలకు పిలుపునిచ్చే మొక్కలు అధికంగా నాటాలని వక్తలు పిలుపునిచ్చారు.పర్యావరణం, జీవావరణ సమతుల్యత పట్ల అందరికి అవగాహన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ఎన్జీఓ లు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంస్థ అధ్యక్షులు ఎక్కలూరురామాంజనేయులు కార్యక్రమానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రీ సర్వే చేయకుండా సంతకాలు చేయమంటున్న సర్వేయర్ అనే అక్షర టైమ్స్ వార్తకు స్పందన


తెలుగు దినపత్రిక అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
epaper.akshratimes.com
26 May 2026 - Page 1

రీ సర్వే చేసినట్లు సంతకాలు చేయమంటున్న సర్వేయర్

- పొలంపైన రీసర్వే చేయకుండా రైతులను ఆఫీసుకు రమ్మంటున్న సర్వేయర్

- రీసర్వే అంతా బూటకం అంటున్న తెలుగురైతులు


తెలుగు దినపత్రిక అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
epaper.akshratimes.com
27 May 2026 - Page 2

కొనసాగుతున్న వైసిపి నాయకుల హవా

- వైసీపీ నాయకులకే వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు

**పామిడి,జూన్05.అక్షర టైమ్స్:** మండలంలోని సొరకాయల పేట గ్రామానికి చెందిన 37-ఏ, 37-బి లో దాదాపు 25 ఎకరాలు అందులో15 మంది రైతుల ఉన్నారు. వారి ఫిర్యాదు మేరకు మే 26న అక్షర టైమ్స్ దినపత్రికలో రీ సర్వే చేసినట్లు సంతకాలు చేయమంటున్న సర్వేయర్ అను కథనానికి స్పందనగా మండల సర్వేయర్ ఎస్.మురళీధర్ కు సర్వేశాఖకు సంబంధించిన రాష్ట్ర డైరెక్టర్ గురువారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ప్రజలు పోలీస్ స్టేషన్ కు వెళ్లాలంటే భయపడేవారు.ఇప్పుడు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే రైతులు ప్రజలు బెంబేలెత్తుతున్నారని, రైతులు భూమి సమస్య, దారి సమస్య, పట్టాదారుపాసుపుస్తకంలో సమస్య తదితర వాటిపై విన్నవించుకోవాలన్నా, అర్జీ ఇవ్వాలన్నా రైతులు భయపడిపోతున్నారని విశ్వసనీయ సమాచారం. ఆ కార్యాలయంలో ఏ అధికారి దగ్గరికి పోయినా అరుపులు,కేకలు,ఘాత్రింపులు వినిపిస్తాయని రైతులు,ప్రజలు ఆవేద వ్యక్తపరుస్తున్నారు. రీసర్వేలో భాగంగా రైతుకు భూమి తక్కువ వచ్చినా,ఎక్కువ వచ్చినా రైతులు అధికారుల దృష్టికి తీసుకొని పోయి సమస్యను విన్నవిస్తామంటే ఆ అరుపులు గాత్రింపులకు రైతులు భయపడి వెనుతిరికి బయటకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం పరుస్తున్నారు. ఈ సాంప్రదాయం గతంలో పోలీస్ స్టేషన్లో ఉండేదని ఇప్పుడు అక్కడ స్నేహపూర్వకంగా పలకరిస్తున్నారని రైతులు ప్రజలు అంటున్నారు. సచివాలయాల సర్వేర్ల ఆగడాలు వర్ణనాతీత మంటున్నారు. పై అధికారులకు నచ్చజెప్పి నీ భూమి సమస్య పరిష్కరిస్తాను, ఎంతిస్తావు అంటూ బేరాలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కార్యాలయంలో ఈ అరుపులు గాత్రింపులు ఇందుకేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా అధికారులు ప్రత్యేక నిఘాబృందం ఏర్పాటు చేయాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

## చెట్లను నాటుదాం పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం

**- అమ్మ జ్ఞాపకార్థం మొక్కలు నాటుదాం: సోమల ప్రకాష్ నాయుడు**

**- పర్యావరణ పరిరక్షణకు మొక్కలే మార్గం - ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి**





**ముదిగుబ్బ,జూన్05.అక్షర టైమ్స్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ముదిగుబ్బ మండలంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఏక్ పేడ్ మా కే నామ్" (అమ్మ పేరిట ఒక చెట్టు) కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సర్కిల్ మరియు కాశీరెడ్డి స్వామి ఆలయం సమీపంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జన్మనిచ్చిన అమ్మకు వందనం చేస్తూ, జగతిని రక్షించే మొక్కను ఆమె పేరిట నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. అమ్మ ప్రేమ శాశ్వతమైందని, ఆ ప్రేమకు గుర్తుగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. "అమ్మ దీవెనలు పొందాలన్నా, ప్రకృతి పచ్చగా ఉండాలన్నా చెట్లను పెంచడం అవసరం. చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని" ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, కేంద్ర ప్రభుత్వ 'అమ్మ పేరిట ఒక చెట్టు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా నాయకులు పసుపులేటి వెంకటేష్, పి.వి. శివకుమార్, ఆర్వేటి గంగులప్ప, దేసు నారాయణ, ఆర్. జనార్ధన్, జి. రాములు, కె. నారాయణ, జె. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో నాయకులు మాట్లాడుతూ, మొక్కలను నాటడమే కాకుండా వాటిని రక్షించి భావితరాలకు పచ్చని, స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చిన్నకోట్ల గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లింపు

**- ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వై. చంద్రమోహన్ ఆధ్వర్యంలో గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు**

**- గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమం**



**ముదిగుబ్బ,జూన్05.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా, రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, సత్యసాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు జీఎం శేఖర్ స్వామి మరియు రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ సహకారంతో ముదిగుబ్బ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వై. చంద్రమోహన్ ఆధ్వర్యంలో చిన్నకోట్ల గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో దోమల నివారణ చర్యల కోసం బ్లీచింగ్ పౌడర్ను కాలువలు, మురుగు ప్రాంతాలు మరియు దోమలు అధికంగా ఉండే ప్రాంతాల్లో చల్లారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ముఖ్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగరాజు, పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పారిశుద్ధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## విద్యాభివృద్ధికి చిరునామా చంద్రబాబు నాయుడు :చినగాని నరసింహ యాదవ్

**- విద్యను పేదల గడపకు చేర్చిన దూరదృష్టి నాయకుడు చంద్రబాబు నాయుడు**

**- గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుదే: చినగాని నరసింహ యాదవ్**



**ముదిగుబ్బ,జూన్05.అక్షర టైమ్స్:** నేటి బాలురను రేపటి బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చినగాని నరసింహ యాదవ్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, మూడు కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాల, ఐదు కిలోమీటర్లకు ఒక హైస్కూల్, ప్రతి మండలానికి ఒక జూనియర్ కళాశాల, ప్రతి రెవెన్యూ డివిజన్కు ఒక ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలనే దూరదృష్టితో చంద్రబాబు నాయుడు పనిచేశారని తెలిపారు. 1995లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కలిపి కేవలం 38 ఇంజనీరింగ్ కళాశాలలు మాత్రమే ఉండేవని, అనంతరం సాంకేతిక విద్యకు పెద్దపీట వేస్తూ ఉన్నత విద్యా అవకాశాలను విస్తరించారని గుర్తుచేశారు. విద్యను నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల గడపకు చేర్చి రైతులు, రైతు కూలీల పిల్లలు కూడా ఇంజనీరింగ్, సాంకేతిక విద్యను అభ్యసించే అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. విద్యాభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువత భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడేనని, ఆయన చూపిన మార్గం రాష్ట్ర అభివృద్ధికి ఆదర్శమని చినగాని నరసింహ యాదవ్ పేర్కొన్నారు.

**సబ్ హెడ్ లైన్:** గ్రామీణ ప్రాంతాలకు ఉన్నత విద్యను చేరువ చేసిన దూరదృష్టి నాయకుడు చంద్రబాబు నాయుడు

## మండల ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తాం

**- రూరల్ మండల తహసిల్దార్ గా ఉదయ్ భాస్కర్ బాధ్యతల స్వీకరణ**



**అనంతపురం,జూన్05.అక్షర టైమ్స్:** అనంతపురం రూరల్ మండల ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని రూరల్ మండలం తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ పేర్కొన్నారు. కూడేరు మండలం ఇన్ చార్జ్ న్చార్జ్ తహసిల్దార్ గా పనిచేస్తున్న పి.ఉదయ్ భాస్కర్ ప్రమోషన్ పై అనంతపురం రూరల్ తహసిల్దార్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం అనంతపురం రూరల్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తనకు తహసిల్దార్ గా పదోన్నతి లభించడం పట్ల ఆయనసంతోషాన్ని వ్యక్తపరిచారు. తనపై నమ్మకంతో ప్రభుత్వం ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అనంతపురం రూరల్ మండల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, వేగంగా అందిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ కు సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు'పైహోరెత్తిన వైసిపి నిరసనలు

**- ఆశలు చూపించి.. ఆవేదన మిగిల్చిన కూటమి ప్రభుత్వం**





**పామిడి,జూన్05.అక్షర టైమ్స్:** ప్రజలను మోసం చేసిన ప్రభుత్వమంటూ నైరుతి రెడ్డి, చెన్నకేశవరెడ్డి ధ్వజం మెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు భారీ ర్యాలీతో బయలుదేరిన వైసీపీ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రాన్ని నిరాశలోకి నెట్టిందని,జిల్లా వైసిపి ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి,జిల్లా కార్యదర్శి పెమ్మక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఆశలు చూపించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చివరకు ప్రజలకు ఆవేదన మాత్రమే మిగిల్చిందని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, సరస్వతి విద్యా మందిరం నుండి భారీ ర్యాలీతో బీసీసీ రోడ్డు గుండా వైయస్సార్ విగ్రహానికి పెద్ద ఎత్తున పూల హారాలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబునాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా మహానాడు వేదికగా 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' అంటూ ప్రకటించుకోవడం ప్రజలను మరింతగా అవమానపరచడమేనని విమర్శించారు.ప్రభుత్వం ఇప్పటికే మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా ప్రధాన హామీల అమలుపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేకపోయిందన్నారు. ఒక గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి, తరువాత మూడు సిలిండర్లకు సంబంధించిన నగదును ఒకేసారి జమ చేస్తామని మాట మార్చారని, ఇలా ప్రజలను మభ్యపెట్టడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేస్తూ పేదలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం మాత్రం కొత్త పింఛన్లు మంజూరు చేయకపోగా, ఇప్పటికే పొందుతున్న పింఛన్లను సైతం తొలగిస్తున్నారని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వం అయినా కనీసం కొంత మేర ఎన్నికల హామీలను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఒక్క శాతం హామీని కూడా నెరవేర్చలేకపోయిందని విమర్శనాస్త్రాలు స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు తమ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వ్యవసాయ రంగంలో యూరియా కొరత కారణంగా రైతులు బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. మెగా డీఎస్సీ పేరుతో వరుసగా జీవోలు విడుదల చేస్తూ నిరుద్యోగులను అయోమయంలోకి నెట్టారని ఆరోపించారు. ఒక జీవోలో జరిగిన తప్పులను సరిచేయడానికి మరో జీవో తీసుకురావడం ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాయని గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను సాగు చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పుడు ప్రజలకు ఉపయోగం లేకుండా పోయాయని, అవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ప్రజలు గ్రహించారని అన్నారు. ప్రజలకు జరిగిన అన్యాయాన్ని తెలియజేయడానికే "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాఅధ్యక్షురాలు నైరుతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పక్కా గృహాల లబ్ధిదారుల జాబితా వెంటనే ప్రకటించాలి సిపిఐ పార్టీ నాయకులు

**చల్లా శ్రీనివాసులు డిమాండ్**

**అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిక**



**ముదిగుబ్బ,జూన్05.అక్షర టైమ్స్:** ముదిగుబ్బ మండలంలో పక్కా గృహాల నిర్మాణంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల జాబితాను తక్షణమే ప్రకటించి తద్వార పక్కా ఇళ్ల నిర్మాణాలను కూడా వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన పక్కా గృహాల నిర్మాణంలో భాగంగా ముదిగుబ్బ మండలానికి కూడా 2725 పక్కా ఇల్లు మంజూరైన నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఆరు నెలలు కిందటే పక్కా గృహాల కోసందరఖాస్తు చేయడం జరిగిందన్నారు, ఈ మేరకు దాదాపు రెండు నెలల కిందటే పక్కా ఇళ్ల అర్హుల జాబితా తయారైనా నేటికీ హౌసింగ్ అధికారులు జాబితాను ప్రకటించకుండా గోప్యంగా ఉంచడంతోపాటు చేర్పులు మార్పులు చేసి త్వరలోనే ఫైనల్ లిస్టు ప్రకటిస్తామని చెబుతుండడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన విమర్శించారు, ఏది ఏమైనా అర్హుల జాబితా సవరణ పేరుతో నిజమైన లబ్ధిదారుల పేర్లు తొలగించకుండా అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయడంతో పాటు తక్షణమే పక్కా గృహాల నిర్మాణాలు ప్రారంభించడానికి కూడా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, లేని పక్షంలో పక్క గృహాల నిర్మాణానికి నోచుకోని ఇల్లు లేని నిరుపేదలతో కలిసి త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు సంబంధిత అధికారులకు తెలియజేశారు,

# పర్యావరణ పరిరక్షణకు సైకిల్ ఎక్కిన తుమ్మల మనోహర్

**- ప్రకృతి పరిరక్షణకు ముందడుగు వేసిన తుమ్మల మనోహర్**

**- ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించిన టీడీపీ నాయకులు**



**ముదిగుబ్బ,జూన్05.అక్షర టైమ్స్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముదిగుబ్బ మండలంలో పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఇంధన పొదుపు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ముదిగుబ్బ మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముదిగుబ్బ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ నాయకత్వం వహించారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, తగ్గిపోతున్న పచ్చదనం వంటి సమస్యలు మానవాళి భవిష్యత్తుకు సవాలుగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడటంలో చిన్న చిన్న చర్యలు కూడా గొప్ప ఫలితాలను ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తుమ్మల మనోహర్ ప్రత్యేకంగా సైకిల్‌ను వినియోగిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యారు. సాధారణంగా ద్విచక్ర వాహనాలు, కార్లను ఉపయోగించే ప్రజలు వారంలో కనీసం కొన్ని రోజులు అయినా సైకిళ్లను ఉపయోగిస్తే ఇంధన వినియోగం తగ్గడంతో పాటు వాయు కాలుష్యాన్ని గణనీయంగా నియంత్రించవచ్చని ఆయన వివరించారు. పర్యావరణానికి మేలు చేసే అలవాట్లు ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలని సూచించారు. సైకిల్ ర్యాలీ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటడం, నీటిని పొదుపుగా వినియోగించడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పచ్చదనం పెరిగితేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం. నేడు మనం ప్రకృతిని కాపాడితేనే రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, తాగునీరు, ఆరోగ్యకరమైన జీవనం అందించగలుగుతాం. సైకిల్ వినియోగం ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందించవచ్చు" అని అన్నారు. ముదిగుబ్బ మండలంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలు కూడా ర్యాలీకి మంచి స్పందన తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు ప్రకటించారు. యువతలో పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీ ముదిగుబ్బ మండలంలో విశేష ఆకర్షణగా నిలిచింది. ప్రజలకు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చేరవేయడంతో పాటు ఇంధన పొదుపు, ఆరోగ్యకర జీవనశైలి, కాలుష్య నియంత్రణ వంటి అంశాలపై చైతన్యం కల్పించడంలో ఈ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ధర్మవరంలో భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**- ఏక్ పేడ్ మాకే నామ్ పిలుపుతో మొక్కల నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి**

**- ప్రతి ఇంటా ఒక మొక్క.. ప్రతి మనిషిలో పర్యావరణ బాధ్యత పెరగాలి**





**ధర్మవరం,జూన్05.అక్షర టైమ్స్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్ పిలుపును స్ఫూర్తిగా తీసుకొని తన మాతృమూర్తి శ్రీమతి నాగుభాయమ్మ గారి పేరిట మంత్రి మొక్కను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.... ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికీ, తెలుగు ప్రజలకు, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గ కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి, పర్యావరణం మానవ జీవితంలో అత్యంత కీలకమైన భాగాలని పేర్కొన్న మంత్రి, ప్రస్తుతం పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ సంక్షోభాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం ఆరోగ్యపరంగానే కాకుండా ఆర్థిక రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. చెట్లు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని చిన్ననాటి నుంచే మనం చదువుకున్నప్పటికీ, ఆధునికీకరణ, అర్బనైజేషన్ పేరుతో చెట్లను విచక్షణారహితంగా తొలగించడం వల్ల నేడు అనేక రకాల ఆరోగ్య సమస్యలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, అకాల వర్షాలు, కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రకృతిని రక్షించుకోవాలంటే చెట్లను నాటడం, వాటిని సంరక్షించడం తప్పనిసరి అని తెలిపారు. తల్లి మన జీవితంలో ఎంత పవిత్రమైనదో, చెట్టు కూడా అంతే పవిత్రమైనదని పేర్కొంటూ, ప్రజల భావోద్వేగాలకు దగ్గరగా ఉండేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని చెప్పారు. ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు, ప్రజలు కూడా భాగస్వాములై తమ ఇళ్లలో, కార్యాలయాల్లో, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గంలో ఫారెస్ట్ శాఖతో కలిసి పెద్ద ఎత్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామని, కదంబం సహా వివిధ రకాల నీడనిచ్చే, ఫలాలను ఇచ్చే చెట్లను ప్రజలకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో వాటిని నాటాలని కోరారు. గతంలో ఖాళీగా ఉన్న ప్రాంతాలను గుర్తించి చెత్త, కంప మొక్కలను తొలగించి అనేక ప్రాంతాల్లో పార్కుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కూడా ప్రజలను భాగస్వాములుగా చేసుకొని మొక్కల నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలోనూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కల పెంపకానికి అనుకూల వాతావరణాన్ని వినియోగించుకునే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన ధరలపై ప్రభావం పడుతున్న సమయంలో ఇంధన పొదుపు చర్యలు కూడా అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైకిల్ ప్రయాణానికి ప్రాధాన్యం ఇస్తున్నారని, అందరూ అలాంటి అలవాట్లను ప్రోత్సహించాలని కోరారు. ఇదే సమయంలో ఆరోగ్య పరిరక్షణలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 7 నుంచి 21వ తేదీ వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. పోలీసులు, వైద్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, రైతులు, మత్స్యకారులు తదితర వర్గాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. యోగాతో శారీరక దృఢత్వం, మానసిక వికాసం, ఆరోగ్యవంతమైన జీవనశైలి సాధ్యమవుతుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షిద్దాం... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు.

# ప్రకృతిని కాపాడుకోకపోతే చాలా అనర్థాలు చూడాల్సి వస్తుంది

**- సైకిల్ తొక్కుతూ సందేశాన్నిచ్చిన ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**

**- మొక్కలు నాటి.. పర్యావరణం కోసం ముందుకు రావాలని పిలుపు**

**- ఎస్ఐఆర్ పై టీడీపీ నాయకులకు అవగాహన**

**- జూన్ 15 నుంచి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచన**



**ధర్మవరం,జూన్05.అక్షర టైమ్స్:** ప్రకృతిని కాపాడుకోకపోతే మనం భవిష్యత్ లో చాలా అనర్థాలు చూడాల్సి వస్తుందని.. ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన బత్తపల్లిలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇందిరమ్మ కాలనీలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సైకిల్ పై వెళ్తూ ప్రజలకు పర్యావరణంపై సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ సమాజంలో మనం కాపాడుకోవాల్సిన వాటిలో అతి ముఖ్యమైనది ప్రకృతి వనరులేనన్నారు. వాటిని అతిగా వినియోగించి హాని కలిగిస్తే భవిష్యత్ లో చాలా ప్రమాదం ఉంటుందన్నారు. నేటి సమాజంలో ఇంధన వినియోగం భారీగా పెరిగిపోయిందన్నారు. దాని ద్వారా కాలుష్యం పెరిగిపోయి.. పర్యావరణం దెబ్బతింటోందన్నారు. దీనికి తోడు చెట్ల పెంపకం కూడా చాలా తగ్గుతోందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు సైకిల్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ.. ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. వాహనాలు వాడే వారంతా కనీసం కొన్ని సార్లైనా సైకిల్ వినియోగిస్తే.. ఇంధన పొదుపుతో పాటు పర్యావరణాన్ని కాపాడిన వారవుతారన్నారు. అలాగే ఎక్కడికక్కడ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే.. పర్యావరణం కాపాడిన వారవుతారన్నారు. ఇది ఏ ఒక్కరి బాధ్యత కాదని.. ప్రజలంతా తమ బాధ్యతగా తీసుకోవాలని శ్రీరామ్ సూచించారు.

**ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండండి.. పరిటాల శ్రీరామ్**

ఎస్ఐఆర్ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. బత్తలపల్లి మండల కేంద్రంలోని దీఖ ఫంక్షన్ హాల్లో ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పై టీడీపీ శ్రేణులు తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద ఈ సందర్భంగా శ్రీరామ్ దిశా నిర్దేశ్యం చేశారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(ఎస్ఐఆర్) చేపడుతుందని.. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఇది ప్రారంభమవుతుందన్నారు. ఈనెల 15వ తేది నుంచి చేపట్టబోతోందని కావున క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని ఆ సమయంలో ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఓట్ల చేరికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని.. ఏ ఎన్నికలకైనా ఓటర్ల జాబితా అనేది చాలా కీలకమని అన్నారు. జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీని పట్ల నిర్లక్ష్యంగా ఉంటే మనకు సంబంధించిన ఓట్లు పోయే ప్రమాదం ఉందన్నారు. గడిచిన ఎన్నికల్లో పని చేసిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్లా విజయం సాధించాలంటే.. ఎస్ఐఆర్ అనేది కూడా కీలకంగా ఉంటుందన్నారు. గ్రామ స్థాయిలో ఓట్ల తొలగింపు, చేరికల విషయంలో నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని శ్రీరామ్ సూచించారు.



# వీరనారాయణస్వామి మైదానంలో హరితోత్సవం

- 200 మొక్కలతో హరిత కార్యక్రమం నిర్వహించిన ఎంపీపీ గొడ్డు మర్రి ఆదినారాయణ యాదవ్
- మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ అందించిన మొక్కలతో మైదానంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకుల సమక్షంలో నాటిన మొక్కలు
- "చెట్లను నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం" నినాదంతో హరిత సంకల్పం





**ముదిగుబ్బ,జూన్05.అక్షర టైమ్స్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముదిగుబ్బ మండలంలోని శ్రీ గొంగటి లింగాయపల్లి వీరనారాయణస్వామి ఆలయ సమీపంలోని స్వామి మైదానం గురువారం పచ్చదనంతో కళకళలాడింది. పర్యావరణ పరిరక్షణ, హరిత విస్తరణ లక్ష్యంగా ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితోత్సవంలో సుమారు 200 మొక్కలను నాటుతూ హరిత సంకల్పాన్ని చాటిచెప్పారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ అందించిన మొక్కలతో ఈ కార్యక్రమం చేపట్టడం విశేషం. ప్రజాప్రతినిధులు, అధికారులు, బీజేపీ నాయకులు, ఎన్డీఏ కూటమి ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, తగ్గుతున్న అటవీ సంపద కారణంగా ప్రపంచం పలు సవాళ్లను ఎదుర్కొంటోందని, ఈ పరిస్థితుల్లో చెట్ల పెంపకం అత్యవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను పెంచి సంరక్షిస్తే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. నేడు నాటిన మొక్కలు రేపటి మహావృక్షాలుగా ఎదిగి భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీడ, జీవవైవిధ్యాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. చెట్లు కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌ను విడుదల చేయడం ద్వారా వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అలాగే భూగర్భ జలాల సంరక్షణ, నేల కోత నివారణ, వర్షపాతం సమతుల్యతకు చెట్లు ఎంతో అవసరమన్నారు. పక్షులు, చిన్న జంతువులకు చెట్లు ఆశ్రయంగా నిలుస్తాయని, గ్రామాల్లో పచ్చదనం పెరిగితే ఉష్ణోగ్రతలు తగ్గి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. "ఒక మొక్కను పెంచడం అంటే భవిష్యత్తుకు ఒక భరోసాను అందించడం'' అని పేర్కొంటూ మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ, డీడీఓ స్పెషల్ ఆఫీసర్ జనార్ధన్, ఏపీడీ వెంకట చలపతి, ఎంపీడీవో హాజీ వలి సాబ్, ఏపీఓ గోపాల్, సర్పంచ్ వేణుగోపాల్, ఎంపీటీసీ నాగభూషణ, తిరుపాలమ్మ, బీజేవైఎం యువమోర్చా వైస్ ప్రెసిడెంట్ ఛత్రపతి, ఓబీసీ మండల అధ్యక్షుడు చంద్రమోహన్, బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గంగాధర్ రెడ్డి, బీజేపీ నాయకులు నాగభూషణ, రవి, లక్ష్మీపతి, ఆదినారాయణ నాయుడు, నారాయణస్వామి, వేణు, చిన్నకోట్ల రాజా, రమణ రెడ్డి, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకులు మంత్రి వై. సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన అందించిన ప్రోత్సాహంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో "చెట్లను పెంచుదాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం -- భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం" అనే నినాదాలతో హరిత సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.



# రూ.810 ప్లాన్‌కు ముందు స్టార్‌లింక్ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. భారతదేశంలో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి మార్గం సుగమం అయింది. ఎలోన్ మస్క్ కంపెనీ ప్రభుత్వం నుండి అవసరమైన లైసెన్స్‌ను పొందింది. జియో, భారతీ ఎయిర్‌టెల్ మద్దతు ఇచ్చిన వన్‌వెబ్ ఇప్పటికే ఈ లైసెన్స్‌ను పొందింది. ఇప్పుడు స్పెక్ట్రమ్ కేటాయింపు తర్వాత, దేశంలో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుంది. మీరు కూడా మీ ఇంట్లో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేయడం గురించి ఆలోచిస్తున్నట్లయితే స్టార్‌లింక్ కిట్‌లో ఏమి వస్తుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆ టెక్నాలజీ ఏంటి? ఏ ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మాత్రమే మీ ఇంటికి సిగ్నల్స్ వస్తాయి? కంపెనీ నెలకు రూ. 810 ప్లాన్ తీసుకువస్తుందని చెబుతున్నారు. కానీ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?




**స్టార్‌లింక్ కిట్**

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. ఇది %ఋఎ% గొడుగు లాగానే ఉంటుంది. ఈ గొడుగుపై అంతరిక్షం నుండి సిగ్నల్స్ ఉన్నాయి. ఇవి కిట్‌తో వచ్చే వై-ఫై రౌటర్‌కు చేరుకుంటాయి. ఆ రౌటర్ ద్వారా మీ ఫోన్, ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లో వై-ఫై ఇంటర్నెట్ నడుస్తుంది.

**810 రూపాయల రీఛార్జ్ అంటే ఏమిటి?**

స్టార్‌లింక్ నెలవారీ ప్లాన్ ఎంత నుండి ప్రారంభమవుతుందో ఇంకా అధికారికంగా చెప్పలేదు. స్టార్‌లింక్ భారతదేశంలో తన సేవలను నెలకు రూ. 810 నుండి ప్రారంభించవచ్చని నివేదిక తెలిపింది. అయితే ఇన్‌స్టాలేషన్ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ఇది సామాన్యుడికి అందుబాటులో ఉండకపోవచ్చు. ఎందుకంటే ఇందులో కిట్ ధర కూడా ఉంటుంది.

**స్టార్‌లింక్ కిట్ ధర ఎంత?**

వివిధ వెబ్‌సైట్‌లలో స్టార్‌లింక్ కిట్ ధరను తనిఖీ చేస్తేలో అందుబాటులో ఉన్న కిట్ ధరను, కెన్యాలో అందుబాటులో ఉన్న స్టార్‌లింక్ కిట్ ధరను పరిశీలిస్తే భారతీయ రూపాయలలో ఈ ధర దాదాపు 30 నుండి 36 వేల రూపాయలు. అంటే స్టార్‌లింక్ కనెక్షన్ పొందడానికి ముందు, మీరు కిట్ పొందడానికి దాదాపు 30 వేల రూపాయల బడ్జెట్‌ను కలిగి ఉండాలి. కంపెనీ ఇన్‌స్టాలేషన్ ఛార్జీలు వసూలు చేయకపోయినా, కిట్ ధర ఇప్పటికీ ఎక్కువగా ఉంటుంది. దీనిని సబ్సిడీ పథకం కింద అందించవచ్చు. అయితే, తుది ధర కోసం అధికారిక సమాచారం కోసం మనం వేచి ఉండాలి.

## కొందరు మాత్రమే ధనవంతులుగా ఎలా మారుతున్నారు..

# మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఇవే!



ధనవంతులుగా మారడం అనేది కేవలం అదృష్టం లేదా కృషి మాత్రమే కాదు, ఆర్థిక క్రమశిక్షణ, ఆలోచనా విధానం, పెట్టుబడి వ్యూహాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ధనవంతులుగా మారినవారు సాధారణంగా కొన్ని ప్రత్యేకమైన అలవాట్లను, ఆలోచనా విధానాలను కలిగి ఉంటారు. కొందరు మాత్రమే సంపదను ఎలా కూడబెడుతున్నరు. మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఏమిటి అనే విషయాలను ఇప్పుడు వివరంగా చూద్దాం. డబ్బు సంపాదించే మనస్తత్వం ఉన్నవారు ఆర్థికంగా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. అవి స్వల్పకాలికంగా ఉండవచ్చు, లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. ఆ లక్ష్యాలను సాధించడానికి ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకొని, దానికి కట్టుబడి ఉంటారు. కేవలం ఒకే ఆదాయ వనరుపై ఆధారపడకుండా, అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవడంపై దృష్టి పెడతారు. పక్క వ్యాపారాలు, వివిధ రకాల పెట్టుబడులు వంటి వాటి ద్వారా తమ సంపాదనను పెంచుకుంటారు. అంతేకాదు.. మధ్య తరగతి వారికి డబ్బున్న వారికి ఆలోచన, ఆచరణల్లో ఈ తేడాలుంటాయని నిపుణులు చెప్తున్నారు. పొదుపు, తెలివైన పెట్టుబడులు: సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని నిరంతరం పొదుపు చేస్తారు. ఈ పొదుపు చేసిన డబ్బును స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్, లేదా ఇతర లాభదాయక వ్యాపారాలలో పెట్టుబడిగా పెట్టి తమ సంపదను వృద్ధి చేసుకుంటారు. వీరికి "ఖర్చులు పోగా మిగిలింది పొదుపు" అనే ఆలోచన ఉండదు, "పొదుపు చేయగా మిగిలింది ఖర్చు" అనే సూత్రాన్ని పాటిస్తారు. అప్పులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం: వ్యక్తిగత అవసరాల కోసం అప్పులు చేయకుండా, వ్యాపార విస్తరణ లేదా ఆస్తి సంపాదన వంటి రాబడినిచ్చే పనుల కోసం అప్పులను తీసుకుంటారు. అప్పు తీసుకున్న దానికంటే ఎక్కువ రాబడినిచ్చే విధంగా వాటిని వినియోగించుకుంటారు. లెక్కించబడిన రిస్క్‌లు తీసుకోవడం: వ్యాపారంలో, పెట్టుబడులలో రిస్క్ తీసుకోవడానికి వెనుకాడరు. అయితే, అది కేవలం గుడ్డిగా కాకుండా, ప్రణాళికాబద్ధంగా, లెక్కించబడిన రిస్క్‌గా ఉంటుంది. నిరంతర అభ్యాసం, ఆర్థిక పరిజ్ఞానం: ఆర్థిక విషయాలపై నిరంతరం నేర్చుకుంటూ ఉంటారు. మార్కెట్ పోకడలను అర్థం చేసుకుంటారు, ఆర్థిక విశ్లేషణ చేస్తారు. తమ నైపుణ్యాలను, ఆర్థిక జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ ఉంటారు. ఖర్చులను నియంత్రించుకోవడం: సంపాదించినంత ఖర్చు చేయకుండా, అనవసరమైన ఖర్చులను తగ్గించుకుంటారు. వారికి అవసరమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేస్తారు. ఇది పెట్టుబడులకు ఎక్కువ డబ్బును కేటాయించడానికి సహాయపడుతుంది. మధ్య తరగతి వారు చేసే సాధారణ పొరపాట్లు అనేక మంది మధ్య తరగతి ప్రజలు అదే స్థితిలో ఉండిపోవడానికి కొన్ని సాధారణ పొరపాట్లు కారణం అవుతాయి. నిర్దిష్ట ఆర్థిక ప్రణాళిక లేకపోవడం: చాలా మంది మధ్య తరగతి ప్రజలకు భవిష్యత్తు కోసం స్పష్టమైన ఆర్థిక లక్ష్యాలు, వాటిని చేరుకోవడానికి ఒక ప్రణాళిక ఉండదు. ఎక్కడికి వెళ్లాలో తెలియకపోతే, ఎప్పుడూ అక్కడికే చేరుకోలేరు అన్నట్లు. ఆదాయాన్ని బట్టి ఖర్చులను పెంచుకోవడం: ఆదాయం పెరిగినప్పుడల్లా ఖర్చులను కూడా విపరీతంగా పెంచుకుంటారు. కొత్త జీతం పెరగ్గానే పెద్ద ఇల్లు, కొత్త కారు, ఖరీదైన గాడ్జెట్‌లు కొనడం వంటి "లైఫ్‌స్టైల్ ఇన్ఫ్లేషన్" వల్ల పొదుపు చేయలేకపోతారు. తక్కువ పొదుపు లేదా అత్యవసర నిధి లేకపోవడం: "ఖర్చులు పోగా మిగిలింది పొదుపు" అనే విధానాన్ని అనుసరించడం వల్ల పెద్దగా పొదుపు చేయలేరు. అత్యవసర పరిస్థితుల కోసం (ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం) కనీసం ఆరు నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోకపోవడం ఒక పెద్ద లోపం. అనవసరమైన అప్పులు: క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు వంటి వాటిపై అధిక వడ్డీకి అప్పులు తీసుకుని, వాటిని విలాసవంతమైన లేదా తక్షణ ఆనందం ఇచ్చే ఖర్చుల కోసం వాడతారు. ఇది అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తుంది. పెట్టుబడులపై సరైన అవగాహన లేకపోవడం: పెట్టుబడుల గురించి సరైన జ్ఞానం లేకపోవడం, లేదా నష్టభయం (రిస్క్) తీసుకోవడానికి భయపడటం వల్ల తమ డబ్బును కేవలం పొదుపు ఖాతాలలో లేదా తక్కువ రాబడినిచ్చే పథకాలలో మాత్రమే ఉంచుతారు. ద్రవ్యోల్బణం వల్ల డబ్బు విలువ తగ్గుతున్నా, దాన్ని అధిగమించే రాబడిని పొందలేకపోతారు. సామాజిక పోలిక: ఇతరులు కొన్న వస్తువులను తాము కూడా కొనాలనే సామాజిక ఒత్తిడి, లేదా ప్రదర్శనా వాంఛతో అనవసరమైన, ఖరీదైన ఖర్చులు చేస్తారు. ఒకే ఆదాయ వనరుపై ఆధారపడటం: ఉద్యోగం లేదా ఒకే వ్యాపారంపై ఆధారపడి, అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించరు. ఇది ఆర్థికంగా బలహీనపరుస్తుంది. ఆర్థిక విద్యను విస్మరించడం: డబ్బును ఎలా నిర్వహించాలి, పెట్టుబడులు ఎలా పెట్టాలి, పన్నులు ఎలా తగ్గించుకోవాలి వంటి ఆర్థిక విషయాలపై నేర్చుకోవడానికి ఆసక్తి చూపరు. ఈ జ్ఞానం లేకపోవడం వల్ల చాలా పొరపాట్లు చేస్తారు.

## ఇది మామూలు 'మ్యాటర్' కాదు..

# ఆ ఈవీ బైక్‌పై అదిరే ఎక్స్ఛేంజ్ ఆఫర్



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు ఈవీ స్కూటర్లను వాడేందుకు ముందుకు రావడంతో అమ్మకాలు మరింత పెరిగాయి. అయితే ఇటీవల కాలంలో ఈవీ బైక్‌లను కూడా మార్కెట్లో రిలీజ్ చేస్తున్నారు. ప్రముఖ ఈవీ స్టార్టప్ కంపెనీ మ్యాటర్ తన ఈవీ బైక్ అదిరే ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను ప్రకటించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్, మ్యాటర్ తన తొలి ఉత్పత్తి ఏరాపై అద్భుత ప్రయోజనాలను ప్రకటించింది. మ్యాటర్ ఏరా ఈవీ బైక్ 5000, 5000ం అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. వీటి ధర రూ.1.74 లక్షలు, రూ.1.84 లక్షలుగా ఉన్నాయి. 'మిషన్ ఎక్స్ఛేంజ్ అంటే స్మోక్ టు క్లీన్ ఫ్యూచర్, ఫ్యూయల్ టు ఛార్జ్' పథకం కింద కస్టమర్లు తమ ప్రస్తుత పెట్రోల్ 2 వీలర్ లేదా 4 వీలర్‌కు ఎక్స్ఛేంజ్ విలువను క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా లేదా సందర్శించడం ద్వారా తక్షణమే తనిఖీ చేయవచ్చని ద్విచక్ర వాహన తయారీదారు పేర్కొన్నారు. అదనంగా మ్యాటర్ 5000పై అదనపు ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు రూ.10,000 విలువైన బీమా, రిజిస్ట్రేషన్ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. మిషన్ ఎక్స్ఛేంజ్ పథకంతో ద్వారా భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సాయం చేయడమే లక్ష్యమని మ్యాటర్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహల్ లాల్భాయ్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో కంపెనీ తన ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్కు జీవితకాల బ్యాటరీ వారంటీని ప్రవేశ పెట్టింది. మ్యాటర్ ఏరా ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ సెగ్మెంట్‌కు మాన్యువల్ గేర్‌బాక్స్‌ను పరిచయం చేసింది. ఇందులో ఎకో, సిటీ మరియు స్పోర్ట్ అనే మూడు రైడింగ్ మోడ్లతో యాడ్ చేయబడిన 4-స్పీడ్ ట్రాన్స్మిషన్ ఉంటుంది. ఈ సెటప్ వైవిధ్యమైన రైడ్ కాంబినేషన్లను అనుమతిస్తుంది. సాధారణంగా సాంప్రదాయ ఈవీలు అందించే దానికంటే ఎక్కువ డైనమిక్ అనుభవాన్ని కోరుకునే రైడర్లను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏరా బైక్‌లు లిక్విడ్-కూల్డ్ పవర్ ట్రెయిన్‌తో వస్తాయి. అందువల్ల వేడి పరిస్థితులలో మోటారు మరియు బ్యాటరీ పనితీరును కొనసాగించడానికి అనుమతిస్తుంది. ఏరా 5 కేడబ్ల్యూహెచ్, ఐపీ67-రేటెడ్ బ్యాటరీతో కూడా వస్తుంది. ఇది ఒకే ఛార్జ్ పై 172 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ 2.8 సెకన్లలోపు 0 నుండి 40 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. మ్యాటర్ ఏరాలో నావిగేషన్, మీడియా, కాల్స్, ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్స్‌కు మద్దతు ఇచ్చే ఏడు అంగుళాల టచ్ స్క్రీన్ డ్యాష్ బోర్డ్ ఉంది. ఈ బైక్లో హెరిమ్ ఛార్జింగ్ కోసం 5 ఎంపీ సాకెట్లకు అనుకూలమైన స్టాండర్డ్ ఆఫ్బోర్డ్ ఛార్జర్ కూడా ఉంది. రియల్ టైమ్ డేటా యాక్సెస్, రిమోట్ లాకింగ్, జియో-ఫెన్సింగ్, మెయిటెనెన్స్ అలెర్ట్స్‌ను అందించే మొబైల్ యాప్ ఈ బైక్ ప్రత్యేకతలుగా ఉన్నాయి.

# వావ్.. ఉద్యోగం పోగొట్టుకున్న తర్వాత కూడా ప్రభుత్వం జీతం చెల్లిస్తుంది!




ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు.. ప్రపంచంలోని అనేక దేశాల విధానాలు వారి పౌరులకు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయి. నార్వేలో అలాంటి ఒక ప్రత్యేకమైన వ్యవస్థ అమలు అవుతోంది. ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే, అతను ఖాళీగా కూర్చోవలసిన అవసరం లేదు. నార్వే ప్రభుత్వం అటువంటి నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందిస్తుంది. తద్వారా వారు ఎటువంటి ఒత్తిడి లేకుండా వారి తదుపరి ఉద్యోగాన్ని వెతుక్కోవచ్చు.

**ఉద్యోగం పోయినా ఆదాయం వస్తుంది:**

నివేదికల ప్రకారం.. నార్వేజియన్ ప్రభుత్వం తన పౌరులకు 'నిరుద్యోగ భత్యం', అంటే నిరుద్యోగ భృతిని అందిస్తుంది. దీని అర్థం ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే వారు ప్రతి నెలా ప్రభుత్వం నుండి నిర్ణీత మొత్తంలో డబ్బును అందుకుంటూనే ఉంటారు. ఆ వ్యక్తికి మరొక ఉద్యోగం దొరికే వరకు లేదా ఒక నిర్దిష్ట కాలపరిమితి పూర్తయ్యే వరకు ప్రభుత్వం ఈ సహాయం అందిస్తుంది.

**ఎంత జీతం వస్తుంది?**

ఈ పథకం కింద నిరుద్యోగికి అతని మునుపటి జీతం ఆధారంగా 62.4% వరకు మొత్తం లభిస్తుంది. అంటే, మీరు మీ మునుపటి ఉద్యోగంలో రూ. లక్ష పొందుతూ ఉంటే నిరుద్యోగంలో కూడా మీరు ప్రభుత్వం నుండి దాదాపు రూ. 62,000 పొందవచ్చు. అయితే, దీనికి కొన్ని షరతులు ఉన్నాయి.

**పరిస్థితులు ఏమిటి?**

ఆ వ్యక్తి గత 12 నెలల్లో కనీసం స్థిర ఆదాయాన్ని సంపాదించి ఉండాలి. అతను తన స్వంత ఇష్టానుసారం తన ఉద్యోగాన్ని వదిలి వెళ్ళకూడదు. ఆ వ్యక్తి నిరంతరం కొత్త ఉద్యోగం కోసం వెతుకుతూ ఉండాలి.ఈ ప్రయోజనం ఎంతకాలం అందుబాటులో ఉంటుంది? నార్వే ప్రభుత్వం ఈ ప్రయోజనాన్ని 2 సంవత్సరాల పాటు అందిస్తుంది. కానీ అది ఆ వ్యక్తి ఉద్యోగం కోల్పోయే ముందు ఎంత కాలం, ఎంత ఆదాయం సంపాదించాడనే దానిపై ఆధారపడి ఉంటుంది. అలాగే, నిరుద్యోగ భృతి పొందుతున్న వ్యక్తి కొత్త ఉద్యోగం కోసం నిజంగా ప్రయత్నిస్తున్నారని నిరూపించడానికి ఉద్యోగ కోసం వెతుకున్న ఆధారాలు, ఇంటర్వ్యూల గురించి సమాచారాన్ని కాలానుగుణంగా అందించాల్సి ఉంటుంది.

**నార్వేజియన్ వ్యవస్థ ఎందుకు ప్రత్యేకమైనది?**

నార్వే ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు సాగడానికి ప్రయత్నిస్తారు. అలాగే వ్యవస్థపై వారి నమ్మకం చెక్కుచెదరకుండా ఉంటుంది.

## ఇక పోస్టల్ పిన్‌కోడ్‌కు స్వస్తి..

# భారత పోస్టల్ శాఖ కొత్త అడ్రస్సింగ్ వ్యవస్థ




పోస్టల్ పిన్‌కోడ్‌లో కీలక మార్పులు జరగనుంది. మీరు చివర్లో మీ చిరునామా ఇచ్చినప్పుడు పిన్ కోడ్ వల్ల ఉపయోగం ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పిన్ కోడ్ అనేది భారతదేశంలోని ఒక ప్రాంతాన్ని లేదా ప్రదేశాన్ని గుర్తించడానికి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన 6 అంకెల సంఖ్య. ఇది ఏ కొరియర్ వ్యక్తిని మీ చిరునామాకు ఖచ్చితంగా మళ్లించదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఒక కొత్త అడ్రస్సింగ్ సిస్టమ్‌ను విడుదల చేసింది. దీనికి డిజిపిన్ అని పేరు పెట్టారు. దీని ఉద్దేశ్యం దేశంలోని ఏ మూల ఖచ్చితమైన చిరునామాను డిజిటల్ రూపంలో అందించడం. ఈ కొత్త వ్యవస్థ అంటే ఏమిటి? మీరు మీ డిజిపిన్‌ను ఎలా కనుగొనవచ్చో తెలుసుకుందాం.

**డిజిపిన్ అంటే ఏమిటి?**

డిజిపిన్ అనేది ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసిన కొత్త డిజిటల్ అడ్రస్ సిస్టమ్. ఈ వ్యవస్థ ఉద్దేశ్యం భారతదేశంలోని ఏ ప్రదేశానికైనా లేదా ప్రదేశానికైనా ఖచ్చితమైన డిజిటల్ గుర్తింపు లేదా ఐడిని అందించడం. ఇది భారత దేశాన్ని సుమారు 4% గ్రిడ్స్ (ఇండ్లు, కార్యాలయాలు, సంస్థలు మొదలైనవాటి)గా విభజిస్తుంది. ఈ ఐడి 10-అక్షరాల కోడ్ డిజిపిన్ అంటారు. ఈ కోడ్ ఏదైనా ప్రదేశం అక్షాంశం, రేఖాంశంపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థ సహాయంతో ఏదైనా వీధి లేదా గ్రామం ఖచ్చితమైన చిరునామాను సులభంగా కనుగొనవచ్చు. ఇప్పుడు ఏ కొరియర్ లేదా ఏ వ్యక్తికి మీ చిరునామాను చేరుకోవడంలో ఎటువంటి సమస్య ఉండదు.

**ఇది పిన్‌కోడ్ నుండి భిన్నంగా..**

డిజిపిన్, పిన్‌కోడ్ రెండూ చిరునామాలను గుర్తించడానికి ఉపయోగించినప్పటికీ, వాటి పని విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. పిన్‌కోడ్ అనేది చాలా పెద్ద ప్రాంతాన్ని గుర్తించే 6 అంకెల సంఖ్య. డిజిపిన్ అనేది భారతదేశంలోని ఏదైనా ప్రదేశం ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించడంలో సహాయపడే డిజిటల్ స్థాన వ్యవస్థ. పిన్‌కోడ్ 6 అంకెలతో కూడినట్లే, డిజిపిన్ అనేది 10 అక్షరాల ప్రత్యేక కోడ్. ఈ వ్యవస్థలో మొత్తం దేశం 4ఐ4 మీటర్ల గ్రిడ్‌గా విభజించారు. దీని తరువాత, ప్రతి భాగానికి 10 అక్షరాల ప్రత్యేక కోడ్ అందిస్తారు. మొత్తంమీద డిజిపిన్ మరింత ఖచ్చితమైన స్థానాన్ని ఇస్తుంది. అయితే పిన్‌కోడ్ ప్రాంతం గురించి సమాచారాన్ని మాత్రమే ఇస్తుంది.